జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 28 డిసెంబర్ 2024



## మహిళలకు సాంకేతిక విద్య వృత్తి నైపుణ్యత అవసరం



# ప్రైవేటు ల్యాబ్ దందా





ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల నిరుపేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు లేబరటరీల దందా జోరుగా నడుస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ల్యాబ్ సిబ్బంది తో పాటు కొంతమంది పెద్ద డాక్టర్ల సహకారంతో ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా ఉందని పేషెంట్లను మాయ మాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. అనంతరం వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్టులకు తరలిస్తున్నారు. ఎంజీఎంలో ఉచితంగా చేసే టెస్టులకు కూడా రూ.వెయ్యికి పైగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎంజీఎం డాక్టర్ల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా సాగుతుండగా, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రైవేటు సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయిఎంజీఎం ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసేందుకు ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఆయా ల్యాబ్ ల్లో అప్పుడప్పుడు - మిగతా2లో

## గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి మండలం లో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న టోకెన్ సమ్మె విజయవంతమైందని యూనియన్ మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఎస్కే హుస్సేన్,చాదరాసి పల్లి నాగేశ్వరరావు తెలిపారు.




## సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలి



సీతారామ ఫేస్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలని, ఐదు మండలాలకు తాగు సాగునీరు ఇవ్వాలని, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు.సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపగాని శంకర్రావు మాట్లాడుతూ..

# కోహెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి వి. సతీష్

**కోహెడ :** పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి. గ్రామాలను తరచుగా వీపిఓ లు సందర్శించాలి. నిజాయితీగా విధులు నిర్వహించడం చాలా ముఖ్యం ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలిప్రతి దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఏసీపీ వి సతీష్ అన్నారు. శుక్రవారం నాడు అయన కోహెడ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసారు. ఏసీపీ మాట్లాడుతూ. అంకిత భావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, నమోదవుతున్న కేసుల గురించి మరియు కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్ట్ లను పై నిఘా ఉంచాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ను వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు. కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కేడీలు,డిసీలు,సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

## ప్రైవేటు ల్యాబ్ దందా

-మొదటిపేజీ తరువాయి

కెమికల్స్ కొరత ఏర్పడి వివిధ టెస్టులకు అంతరాయం ఏర్పడుతోంది. అంతేగాకుండా ఎంజీఎంకు వచ్చే రోగుల తాకిడి దృష్ట్యా అప్పటికప్పుడు రిపోర్టులు అందించడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతుంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ల్యాబుల నిర్వాహకులు ఎంజీఎంలోకి ఎంటరై దందా మొదలు పెడుతున్నారు.ఎంజీఎం హాస్పిటల్ ముందున్న ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది అన్ని వార్డుల్లో కలియ తిరిగి, ఎవరికైనా టెస్టులు అవసరమేమో కనుక్కుంటున్నారు. అనంతరం వారిని నెమ్మదిగా మాటల్లో పెట్టి ప్రైవేటు ల్యాబుల్లో టెస్టులు చేయించి, వెంటనే రిపోర్టులు కూడా తెచ్చి ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దీంతో చేసేదేమీ లేక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులు వారికి శాంపిల్స్ ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారు. డాక్టర్లు రాసిన ఏ చిన్న టెస్టు చేసేందుకైనా ప్రైవేటు ల్యాబుల సిబ్బంది రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా వసూలు చేస్తారని, అక్కడి డాక్టర్లకు నెలవారీగా మామూళ్లు ఇచ్చి ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎంజీఎం ఆస్పత్రిలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టు సరిగా రాదని ప్రైవేట్ లో చేయించుకోమని పేషెంట్లకు కొంతమంది వైద్యులే ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతోనే పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్ ల సిబ్బందికి శాంపిల్స్ ఇస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గతం నుంచే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఇష్టారీతిన సాగుతోంది. ఈ విషయంపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప ఎంజీఎం ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉచిత వైద్యం కోసం ఎంజీఎం కు వస్తున్న నిరుపేదలకు ప్రైవేటు ల్యాబ్ల వ్యవహారంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతుండగా.. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు ల్యాబుల దందాకు అడ్డుకట్ట వేయాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి ఎంజీఎం ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో.. లేదా ఎప్పటిలాగే ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులకే వత్తాసు పలుకుతారో చూడాలి.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా పట్టణంలోని నంది విగ్రహం వద్ద శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ ని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాద రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యం లోనే సాధ్యం కావడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా విప్ తెలిపారు.. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధానికి మృతి కి సంతాపం... మున్సిపల్ చైర్మన్,సిబ్బంది.



**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.**

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల, మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలను సరైన క్రమంలో పెట్టిన మహనీయుడని, రెండు పర్యాయాలుగా ప్రధానమంత్రి చేసిన మహెూన్నతుడని, తన పరిపాలన నిజాయితీ, మంచితనం,సమర్ధవంతంగా పనిచేయడం లాంటివి ఆయనను చూసి నేర్చుకోవచ్చని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు,సిబ్బంది ఉన్నారు.

## ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హెూదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.స్పీచ్ పాయింట్స్ దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది.మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు. 2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు.1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు.భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు.దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది.ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు.ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది.ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు.2008లో చారిత్రాత్మకమైన భారతదేశం - అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు.దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే.ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారు.ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయింది.అన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే... మట్టా

**-గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయాం..**

**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.**

భారత మాజీ ప్రధాని,గొప్ప ఆర్థికవేత్త, భారతదేశాన్ని ఒక సరాళమైన మార్గంలో పెట్టి నడిపించిన మహెూన్నతుడు, శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించడం తో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. జోహార్ మన్మోహన్ సింగ్ అంటూ నినాదాలతో ఆయనకు సంతాపం తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండుసార్లు భారత ప్రధానిగా చేసి,ఆర్థిక వ్యవస్థను, ఎం.జి.ఎన్ఆర్.ఈజీఎస్, ఆర్టిఐ యాక్ట్, ఆధార్ వంటి బృహత్తర కరమైన కార్యక్రమాలు రూపకల్పన చేసి చరిత్రలో నిలిచారని, నీతి నిజాయితీకి వారి పేరుగా పరిపాలన చేశారని, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థికవేత్తగా వారికి సూచనలు,సలహాలు ఇచ్చి భారతదేశాన్ని సముచితమైన గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి మహెూన్నతుడ్ని కోల్పోవడం చాలా బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు,గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి భీమిరెడ్డి సుబ్బారెడ్డి,వంగరి రాకేష్,కమల్ పాషా, చల్లగుండ్ల కృష్ణయ్య, కంటే నాగలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే...మట్టా

**సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.**

వేంసూర్ మండల పరిధిలోని,మర్లపాడు గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రేమ విందు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులకు అతి పవిత్రమైన పండుగ క్రిస్మస్ అని,ఆ పండుగ ప్రతి క్రైస్తవుడు సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రేమ విందుని ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతోనే ఈ విందును ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. క్రైస్తవులంతా ఐకమత్యంగా ఉండేందుకు, అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసేందుకు, ఈ విందు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు,కాంగ్రెస్నాయకులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి మండలం లో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న టోకెన్ సమ్మె విజయవంతమైందని యూనియన్ మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఎస్కే హుస్సేన్,చాదరాసి పల్లి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం టోకెన్ సమ్మె సందర్భంగా ఎంపీడీవో ఆఫీసు ముందు టెంటు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్కే హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత - ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసన తెలుపుతుంటే సమస్యలు పరిష్కరించకపోగా నిర్బంధం ప్రయోగిస్తున్నదని విమర్శించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనంరూ 23000/- అమలు చేయాలని,గత బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు చెల్లించాలని, పీఎఫ్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలను కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, చనిపోయిన లేక అనారోగ్యంతో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలకే ఈ పనిని అప్పగించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ఎన్నికల




సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల గ్రామపంచాయతీ కార్మికులు పూర్తిస్థాయి సమ్మెలోకి వెళ్లడానికి వెనకాడరని, ఈ బడ్జెట్ సమావేశాలను కూడా స్తంభింప చేస్తారని హెచ్చరించారు. ఈ సమ్మెలో బోళ్ల కొమరయ్య, గుగులోతు శ్రీను, మురళి, చైతన్య, నగేష్, రాంబాబు, వెంకన్న, ఉమా, మంగమ్మ, కోటేష్, యాదగిరి, ఉపేందర్, హిట్లర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలి

**-5 మండలాలకు తాగు సాగునీరు అందించాలి.**

**- మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలి.**

**-తెలంగాణ జన సమితి డిమాండ్.**

కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:

సీతారామ ఫేస్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలని, ఐదు మండలాలకు తాగు సాగునీరు ఇవ్వాలని, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు.సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపగాని శంకర్రావు మాట్లాడుతూ కారేపల్లి, కామేపల్లి, గార్ల , ఇల్లందు, బయ్యారం మండలాలకు తాగు, సాగునీరు అందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫేస్ వన్ కాలువను టిఆర్ఎస్ ప్రభుత్వమే ఉల్లంఘించి నిర్మాణాన్ని చేపట్టక పోవడం తో తీరని అన్యాయం చేసిందన్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సీతారామ ప్రాజెక్ట్ ఫేస్ వన్ కాలువ నిర్మాణం చేపట్టి ఏజెన్సీ ప్రాంతానికి త్రాగు, సాగునీరు అందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మంత్రులు సైతం ఈ కాలువ నిర్మాణం పై ఉదాసీనతగా



వ్యవహరించడం తగదన్నారు..మున్నేరు ప్రాజెక్టు నిర్మాణంలో కూడా టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. 50 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మున్నేరు ప్రాజెక్టును నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ వారి ప్రభుత్వం సరైన రీతిలో స్పందించి ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన ఏర్పాట్లను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీతారక రామారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం కన్వీనర్ బట్టు రాజేందర్ నాయక్, రఘునాథపాలెం మండలం కన్వీనర్ ఉన్నాం సతీష్ కుమార్, గార్ల మండలం కన్వీనర్ ఎల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించిన ఎంపీ ఓ



కారేపల్లి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం పరిధిలోని బాజు మల్లాయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం సర్వేను మండల పంచాయతీ అధికారి ఎం, రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ని తొందరగా పూర్తి చేయాలని ఇంటి పన్నులు వసూలు చేసే కార్యక్రమం తనిఖీ చేయడం జరిగింది, త్వరగా ఇంటి పన్నులు,పూర్తి కావాలని, ఆదేశించటం జరిగింది. సబ్ సెంటర్, తనిఖీ



చేయడం జరిగింది, సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. 108 మండల హెడ్ క్వార్టర్ లో, అందుబాటులో ఉన్నదని, దాని సేవలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, బోటి తండా గ్రామపంచాయతీలో, నర్సరీ, వైకుంఠధామం, డంపింగ్ షెడ్డులను పరిశీలించా రు. సర్వేను ఇతరత్రా పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, కార్యదర్శి, K.అనిల్ కుమార్, సబ్ సెంటర్ Mlhp కళ్యాణి, ఏఎన్ఎం, ఉష, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి నివాళులర్పించిన 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి భర్త గజ్జల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన దేశానికి, కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవ చేశారని కొనియాడారు.అంతేగాక అనేక విప్లవాత్మక సంస్కరణలు చేయడంలో దేశంలోనే ఒక ఆర్థిక సంస్కరణ కర్తను కోల్పోయిందని అంతేకాక దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈ కార్యక్రమంలో కందిమల్ల శీను అంకాల భద్రం పాలకొండ ఉపేందర్ వెంకటేష్ మరియు 28వ డివిజన్ నాయకులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించరు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**-ఒకరి పరిస్థితి విషమయం.**

**-ముగ్గురికి గాయాలు.**



కారేపల్లి, డిసెంబర్ 27 ,ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ శివారులో గల ఓపెన్ కాస్ట్ మూలమలుపు వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఎదురుగా వచ్చి గుద్దుకోవడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఎన్. రాజారామ్, తెలిపిన వివరాల ప్రకారం ఇట్టి ప్రమాదంలో సంఘటన స్థలంలో



అక్కడికక్కడే ఎల్లావుల మల్లయ్య తండ్రి మాలాద్రి ( 40) ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఇతను టీవీఎస్ ఎక్సెల్ (TS 04fk0038)పై ఉసిరికాయలపల్లి నుండి ఇల్లందు వైపు వెళ్తున్నాడు, అతనితోపాటు మరో ఇద్దరు ప్రయాణికులు ఇతని వెనుక వచ్చారు. అదేవిధంగా ఎదురుగా ఇల్లందు నుంచి కారేపల్లి వైపుగా వస్తున్నటువంటి పల్సర్ (TS 04fd6857)బండి పై ఉన్న తేజోతి లక్ష్మణ్, మరొక వ్యక్తి ఉన్నారు. వీరు పరస్పరం ఎదురెదురుగా వచ్చి గుద్దుకోవడం వల్ల అప్పటికప్పుడే సంఘటన స్థలంలో చనిపోయినాడు. మారుతి వెంకటేష్ కు గాయాలు ఇవ్వడం వల్ల మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం హాస్పిటల్ కి తరలించడం జరిగింది. రెండు వాహన ప్రమాదాలలో ఒకరు మరణించగా మిగిలిన నలుగురు చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటువంటి ఆయన తెలిపారు.

## మన్మోహన్ సింగ్ కి ఘన నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు




కారేపల్లి, డిసెంబర్ 27 ,ప్రజా జ్యోతి:

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రమహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాలమంజుల, పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ లూ మాట్లాడుతూ దేశం ఒక గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని, వారు ప్రధాని గా ఉన్న సమయంలోనే మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ సి సెల్ జిల్లా నాయకులు మేదరి.వీరప్రతాప్(టోనీ), వాణిజ్యవిభాగంజిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ మనియర్,సొసైటీ డైరెక్టర్ లూ అడ్డగోడ ఐలయ్య,బానోత్ హిరలాల్,మండలకో ఆప్షన్ మాజీ సభ్యులుహనీఫ్, మైనారిటీ జిల్లా నాయకులు షేరు, షఫీ, తాజుద్దీన్,ష%శీ%శుద్దీన్, మాజీ ఎంపిటిసి బానోత్ రాంచందర్,ఎస్ టి సెల్ నాయకులు వాంకుడోత్ గోపాల్, సక్కు, సత్యం గాంధీ, తేజవత్ బాబురావు,భూక్యా బన్సీలాల్,తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల కుటుంబానికి మువ్వా నివాళి.



సత్తుపల్లి డిసెంబర్27 ప్రజా జ్యోతి.

వేంసూర్ మండల పరిధిలోని చోడవరం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం కొప్పుల సత్యనారాయణ మృతి చెందినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట దొడ్డ రాజేంద్రప్రసాద్, కిషోర్,మోరంపూడి శ్రీధర్, సాయి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నేడు బొమ్మ కళాశాలలో ఆఫ్ క్యాంపస్ డ్రైవ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో కే-టెల్ సంస్థ ఆధ్వర్యంలో నేడు శనివారం ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ (మెగా జాబ్మేళా) నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్లో 2020 నుండి 2025 ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు బీటెక్, బీ. ఫార్మసీ, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటల నుండి బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలకు అర్హత కలిగిన విద్యార్థులు రెజ్యూమ్, జీరాక్సు సర్టిఫికెట్లు, 2 ఫోటోలు తీసుకొని క్యాంపస్ ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్లో పాల్గొనే విద్యార్థులు ఎంట్రీ ఫీజుగా రూ 200 చెల్లించాలని పేర్కొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల చిత్రపటానికి నివాళులు అర్పించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు

**-రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ శాసనమండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ ఈ దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయామని వారు లేని లోటు చాలా స్పష్టంగా దేశానికి కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తుందని వారు లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఇలాంటి మహోన్నత నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించించారని ఒక సామాన్య కుటుంబం నుంచి గొప్ప ఆర్థిక వేత్తగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా ఈ దేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని, మన్మోహన్ సింగ్ కృషి ఈ దేశం ఎప్పటికీ మరవబోదని వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రేపటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి మూడవ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తూ వారం రోజులపాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని తెలియజేసినారు... ఈ కార్యక్రమంలో నగర కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా,యువజన,ఓబీసీ ,ఎస్సీ , కిసాన్ కాంగ్రెస్,మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,పీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ ,మిక్కిలినేని మంజులనరేందర్, జిల్లా ఐ ఎన్ టి యు సి కార్యనిర్వహక అధ్యక్షులు ఎండీ వై పాషా,జిల్లా ఓబీసీ సెల్ ఉపద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు నుకారపు వేంకటేశ్వరరావు, బోజెడ్ల సత్యనారాయణ, కమతం రామక్రిష్ణ, తూములూరి లక్ష్మి నరసింహారావు, వాసిం భాయ్, మహమూద్, దొడ్డా ప్రవీణ్,నారపొగు సుదర్శన్,దేవపొంగు సుదర్శన్, ఐ ఎన్ టి యు సి ఫజల్, ఆలె సాయికిరణ్, మంకెన వాసు,తుపాకుల వెంకన్న, భానోత్ ఉత్తేజ్,కందుల శ్రీను, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,భవాని,సమీరా, జ్యోతి,పర్వత శ్రీను, పేరం యశ్వంత్, ఫరీద్ ఖాద్రి, రమణ, భాస్కర్,దుంపల రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.


## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ... రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్



**-ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు. ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు సాంకేతిక విద్య వృత్తి నైపుణ్యత అవసరం






- డా. కె.వి కృష్ణా రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని సమర్థానం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ నేటితో ముగియడం తో ఈరోజు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి. కృష్ణారావు, సమర్థానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ అవసరమని ఇవి కలిగినప్పుడే మంచి సంస్థల్లో ఉద్యోగాన్ని సాధించవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇలాంటి శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో విద్యార్థులకు సహకరించిన శిక్షణా కేంద్రం నిర్వాహకులను అధ్యాపకులను అభినందించారు . ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని భవిష్యత్తులో జరగబోవు పోటీ పరీక్షలు కంప్యూటర్ లో మాత్రమే జరుగుతాయని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని సమర్థానం దివ్యాంగుల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది మహిళలకు కంప్యూటర్ విద్యను అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన శిక్షణా కేంద్రం నందు విద్యార్థులు మూడు నెలల శిక్షణను పూర్తిచేసుకుని 18 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలను సాధించారని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమాశంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ సతీష్ , అధ్యాపకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

శుక్రవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. పివి.నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి



సూరం శెట్టి నాగభూషణం మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్ గాంధీ పదం అధ్యక్షుడు బోడేపూడి గోపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ, శీలం వెంకట్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్, సూర్యదేవర కోటేశ్వరరావు, ఆవుల శీను,అల్లాడి గోపాలరావు పాల్గొన్నారు

# నక్కలగరుబులో పశువైద్య శిబిరం

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

శుక్రవారం నక్కలగరుబు గ్రామం లో పశు వైద్య శిభిరం ను నిర్వహించడం జరిగింది. ఈ శిభిరం లో పశువులకు ఉచిత గర్భ నిర్ధారణ, అన్ని రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పశు విద్యులు డాక్టర్. ఉమకుమారి, వెంకటేశ్వరరావు గారు - గోపాలమిత్ర సూపర్వైజర్, కిరణ్ - జేఈఓ, డి. మురళీ కృష్ణ - గోపాలమిత్ర నక్కలగరుబు, మరియు ఐవి. కృష్ణ, జి. వలరాజు, వి. సురేష్, కె. బోసు - గోపాలమిత్రాలు మరియుసంపసాల రామకృష్ణ - గ్రామ కాంగ్రెస్ నాయకులు, యరదేశి బ్రహ్మయ్య, దేవిశెట్టి మల్లయ్య, దేవిశెట్టి గాంధీ, దేవిశెట్టి అంజయ్య, సంపసాల వెంకటేశ్వర్లు, సంపసాల ముత్తయ్య, నీలపాల కోటేశ్వరరావు, ఆర్. నరసింహారావు, కోట మోష మరియు పశువుల యజమానులు పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి డైనింగ్ హాల్ కు ఫర్నిచర్ బహుకరణ




మధిర ఆర్సి ప్రజా జ్యోతి

శీలం నర్సిరెడ్డి,అరుణ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యూష దంపతులు సుమారు ఒక లక్ష రూపాయలు విలువచేసే డైనింగ్ హాల్ ఫర్నిచర్ ను మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ తోట నరసింహారావు అధ్యక్షత వహించగా మాజీ సర్పంచ్ శీలం వెంకటరెడ్డి ,మాజీ ఎంపీటీసీ రేగండ్ల సాంబశివరావు, గ్రామ పెద్దలు పంగా శేషగిరి,పిల్లి మోజస్, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,పూట్ల పిచ్చయ్య, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరా చారి , బూసా కోటేశ్వరరావు, పైడిపల్లి కిషోర్,మందా మాధవరావు, నరసింహారావు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి-ప్రత్యూష దంపతులను, శీలం వెంకట రెడ్డి ని ఉపాధ్యాయులు శాలువలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు మినరల్ వాటర్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరగా చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# ఏపీ విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రెటరీగా మోదుగు బాలకృష్ణ..

- రెండోసారి వరించిన పదవి..
- సన్మానం చేసిన రాజ్యసభ సభ్యులు, జాతీయ నేత ఆర్. కృష్ణయ్య..



తల్లాడ, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శిగా మోదుగు బాలకృష్ణ మరోసారి నియామకం అయ్యారు. ఈ మేరకు బీసీ సంఘం జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నియామక ఉత్తర్వులు అందించారు. అంతేకాకుండా ఆయన బాలకృష్ణ మరోసారి ఎన్నికైన సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఏపీ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. వీటన్నిటిని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం మరోసారి బాలకృష్ణకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి మరోసారి సెక్రెటరీగా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

**– ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర రావు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు తీరనిలోటు అని డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు సంతాపన్ని తెలిపారు. మన్మోహన్ సింగ్ మరణవార్త దిగ్భ్రాంతి గురించేసిందని వారు దేశానికి రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ ప్రజలకు అనేక సేవలందించారని ఆర్థిక చాణిక్యాలతో దేశాన్ని ముందుకు నడిపిన ఒక గొప్ప నాయకుడుని దేశం కోల్పోయిందని తెలియజేశారు. ఆత్మ కు శాంతి కలగాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర రావు

# పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు స్వచ్ఛంద సంస్థ చేయూత



పెనుబల్లి, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు శుక్రవారం సమారి టన్స్ ఫర్ ది నేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోగులకు ఉపయోగపడే సామాగ్రిని అందజేశారు. డి ఎన్ ఐ సి లైన్స్ క్లబ్, డాల్స్ ,టెక్సాస్ అండ్ ఆర్ వి ప్రసాద్ సంస్థల ఆధ్వర్యంలో లక్షన్నర రూపాయలు విలువచేసే ఓటి డూమ్ లైట్, ఫాగ్ మిషన్, వీల్ చైర్స్ ఇన్ఫార్డ్ ధర్మ మీటర్, బీపీ ఆపరేటర్, చైర్స్ అందజేశారు. సమరి టన్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత రామ్ కుమార్, సభ్యులు ఆర్ వి ప్రసాద్ దామోదర్ లు ఆసుపత్రి సూపర్ నిండెంట్ కిరణ్ కుమార్ కి ఈ సందర్భంగా అందజేశారు. తమ స్వచ్ఛంద సంస్థ గిరిజనాభివృద్ధికి సహాయ సౌకర్యాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలతో పాటు అనేక ప్రభుత్వ కార్యాలయాలకు తమ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ వరుణ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ, విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

**–ఉపాధ్యాయులకు పిలుపునిచ్చిన టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్**

డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

ఈ నెల 28, 29, 30 తేదీలలో నల్లగొండలోజరగబోయే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయము నందు మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి నాగరాజు, ఇ. వీరయ్య ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న ప్రారంభమై 30వ తేదీతో ముగియనున్నాయని, ప్రారంభం రోజు ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ఉంటుందని, అనంతరం ఉపాధ్యాయులకు ఉపయోగపడే విద్యా సదస్సులు నిర్వహించబడుతున్నాయని.. తరువాత 29 ,30 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభలో విద్యా రంగానికి సంబంధించిన అనేక అంశాలు చర్చించనున్నట్లు, ఈ రాష్ట్ర మహాసభల్లో పలు తీర్మానాలను ఆమోదించడంతో పాటు రాష్ట్ర నూతన కమిటీ ని ఎన్నుకొనున్నట్లు తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలి లతోపాటు శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. జంగయ్య,




చావ రవి, రాష్ట్ర నాయకత్వం , ప్రొఫెసర్ నాగేశ్వర్ తో పాటు సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నట్లు.. విద్యా వైజ్ఞానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభ లు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం,కోశాధికారి బి. చెన్నయ్య,కార్యదర్సులు ఎస్. కె.లాల్ అహ్మద్, వి. కొండలరావు,యం. రాజు, బొబ్బిళ్ళపాటి రమేష్, టీ ఏ పి ఆర్ ఏ నాయకులు టి.సాంబయ్య మరియు సీనియర్ సభ్యులు సి. హెచ్.శ్రీహరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య మృతికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ మారెళ్ల మమత, నాయకులు..





తల్లాడ, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)

అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య మృతదేహానికి గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ నాయకులు ఎల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ రాఘవయ్య, దొడ్డ వెంకటయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుడిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నాడని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని అభయమిచ్చారు. నివాళు లర్పించిన వారిలో నాయకులు మారెళ్ళ కోటేశ్వరరావు దుగ్గినేని గోపయ్య, డేవిడ్, నరేష్, పలువురు మాజీ వార్డు సభ్యులు ఉన్నారు.



# పెండింగ్ బిల్లులు మంజూరు చెయ్యాలని మాజీ సర్పంచ్ ల నిరసన

పెనుబల్లి, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ సర్పంచ్ సంఘం పిలుపు మేరకు వివిం బంజర రింగ్ సెంటర్ లోని గాంధీ గారి విగ్రహానికి పెండింగ్ బిల్లులు చెల్లించి అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్ ల కుటుంబాలను ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు మందడపు అశోక్ కుమార్, గోదా చెన్నారావ, భూక్యా పంతులి, తడికమళ్ళ సీత, మామిడి మైసయ్య, ఆళ్ళ అప్పారావు, రాయపుడి మల్లయ్య, సోడె రాంబాబు, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో మన్మోహన్ సింగ్ కు జర్నలిస్టుల నివాళ్ళు

**-మహోన్నత వ్యక్తిని కోల్పోయామన్న జర్నలిస్టులు, నాయకులు**

**పాలేరు డిసెంబరు 27 ప్రజా జ్యోతి**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కూసుమంచి జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో కూసుమంచి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్



సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది అని జర్నలిస్టులు, నాయకులు అన్నారు.జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గరిణె నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, ఇరుగు శ్రీనివాస్,కొమ్ము ప్రభాకర్,వెంకటేశ్వర్లు, గోవిందా వెంకట్, మోహన్ రావు, వెంకట్ రెడ్డి, కొమ్ము ప్రసాద్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ. ఖలీమ్, బానోతు శ్రీనివాస్, బానోతు రాములు నాయక్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అతిపెద్ద విప్లవ పార్టీగా అవతరించబోతున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

**-28 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయండి**

**-తిరుమలయపాలెం ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్**




**తిరుమలాయపాలెం, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :**

రాజకీయ సైతాంతిక పరంగా ఒకే ఎజెండాతో కొనసాగుతున్న రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక విప్లవ శ్రేణులకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేందర్ ప్రసాద్ అన్నారు శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం చర్చలు అనంతరం 2013 చీలిక తర్వాత అనేక విధాలుగా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీ ఇప్పుడు ఒకటవబోతోందనీ ఈ విలీన సభకు ముందస్తుగా ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలం లో వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఈరోజు మండల కేంద్రంలో జనరల్ బాడీలో వారు మాట్లాడుతు దేశంలో అర్ధవలస అర్ధ భూస్వామ్య విధానం కొనసాగుతుందని దాన్ని అంతం చేయటం కొరకు ఫ్యూడల్ వ్యవస్థను రద్దు చేయాలని మహత్తర పోరాటంలో ముందుకు సాగుతూ రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక జరగబోతుందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయక విప్లవాన్ని విజయవంతం చేయాలని ఏకైక లక్ష్యంతో ప్రతిఘటన పోరాట లైన్ ఏకైక మార్గమని రేపు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు కలయిక భారతదేశానికి వన్నె తెచ్చే విధంగా జరగబోతుందని వారు అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకం భారతదేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు ఈ కలయిక భారతదేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి మేలు జరుగుతుందని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, పరం వెంకటేశ్వర్లు, పేరాల శ్రీకాంత్, పాముల మోహన్రావు, భాస్కర్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వ కంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**

నూతన ఎస్సైగా డి హరిత వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి,కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ మండల కిసాన్ ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకట్రామిరెడ్డి,వనుకూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి యం చర్చిలలో వినుకొండ శ్రీనివాస్ దంపతులకు శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గల రెండు ఆర్ సి యం చర్చి సంఘస్తుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలలో భాగంగా సంఘస్తులు ప్రేమ విందును ఏర్పాటు చేసి పెద్ద కోరుకొండి విచారణ గురువులు ఫాదర్ జోజి కి,ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లాల అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు దంపతులకు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దకోరుకొండి విచారణ గురువులు జోజికి తాళ్లూరు వెంకటాపురం ఆర్ సి యం చర్చి సంఘస్తులకు మరియతల్లి సభ్యులకు యూత్ పిల్లలకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘస్తులు మాట్లాడుతూ శ్రీనివాసరావు దంపతులకు సన్మానం చేయటం మాకు ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘస్తులు కందిమళ్ల సామేలు, పారా ప్రకాశం,వినుకొండ జయరాజు,వినుకొండ రాంబాబు, మర్యకట్ల రామారావు, వినుకొండ రాంబాబు (ఇంజనీర్),వినుకొండ దేవసహాయం,కందిమళ్ళ సుదర్శన్ కందిమళ్ళ నరేష్,మర్యకట్ల విష్ణు, కందిమళ్ళ సురేష్ వినుకొండ సుందరరావు,మర్యకట్ల డేవిడ్, పారా అనిల్,పారా చైతన్య,బీరెల్లి రామకృష్ణ,గోపాల మిత్ర కందిమళ్ళ విజయ భాస్కర్, కందిమళ్ళ పుల్లారావు, జోజి,ప్రకాశం,మహిళలు బీరెల్లి రాహేలు,వినుకొండ అంతోనమ్మ, కందిమళ్ళ మరియమ్మ,మర్యకట్ల మేరమ్మ,పారా రాణిమ్మ,పారా సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన 'పొంగల్' పాట సందడి



డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :

మొదలైన 'పొంగల్' పాట సందడివెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ”సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగల్ 'గోదారి గట్టు' గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టులో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ 'మీను' కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. తాజాగా మేకర్స్ థర్డ్ సింగల్ 'పొంగల్..' సాంగ్ అప్డేట్ ఇచ్చారు. ఈనెల 30న ఈ సాంగ్‌ని రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కలర్ ఫుల్, సిగేచర్ డ్యాన్స్ మూమెంట్ తో కనిపిస్తూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్‌ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నెంబర్‌ని కంపోజ్ చేశారు. వెంకటేష్ స్వయంగా ఈ పాట పాడటం బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నెంబర్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలెట్‌లలో ఒకటిగా ఉంటుంది. ఈ చిత్రంలో వెంకటేష్ ఎక్స్ పోలీస్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది అది చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ సోమవారానికి వాయిదా



డిసెంబర్28 ప్రజా జ్యోతి

సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో అల్లు అర్జున్ వర్చువల్‌గా నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టుకు నేరుగా వెళ్లాల్సి ఉండగా.. ఆన్‌లైన్ ద్వారా హాజరవుతారని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. న్యాయమూర్తి అనుమతించడంతో అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని న్యాయవాదులు నాంపల్లి కోర్టుకు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు తాటికొండ కిరణ్ కుటుంబంలో పెళ్లి సందడి

**-ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను ఆశీర్వదించిన**

**-మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**

తిరుమలాయపాలెం, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :



తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ అన్నయ్య, మద్దినేని శ్రీనివాస్ - రమ దంపతుల కుమార్తె కల్పన,లక్ష్మణ్ వివాహావేడుక గురువారం ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. నిన్న జిల్లా పర్యటన కార్యక్రమంలో బిజీగా ఉన్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సత్తుపల్లి పర్యటన ముగించుకుని, అనంతరం రాత్రి వరుడు స్వగ్రామం అయిన కొనిజర్ల లోని వారి స్వగృహానికి వెళ్లి కల్పన - లక్ష్మణ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. సార్ వధువు కల్పన అన్నయ్య కూతురు అంటూ మంత్రి పొంగులేటి కి పరిచయం చేసిన కిరణ్.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి నూతన వధూవరులతోపాటు కుటుంబ సభ్యులతో సరదాగా కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులకు వస్త్రాలు బహుకరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశ అభివృద్ధి ప్రయాణంపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర

**-మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు**

**- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు ఏనాటికి మర్చిపోదు**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్**

పాలేరు డిశంబర్ 27 ప్రజా జ్యోతి



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీ గల నాయకుడిని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ హాఫిజుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ గాంధీభవంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమహమ్మద్.హాఫీజుద్దీన్ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకం మైసయ్య మాట్లాడుతూ ఈ దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయామని వారు లేని లోటు చాలా స్పష్టంగా దేశానికి కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తుందని వారు లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఇలాంటి మహోన్నతమైన నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి ఒక సామాన్య కుటుంబంలో నుంచి గొప్ప ఆర్థికవేత్తగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా ఈ దేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని వారు కృషి ఈ దేశం ఎప్పటికీ మరువబోదని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణోత్ బాసు నాయక్, యువజన నాయకుడు మహమ్మద్ రఫీ, బెల్లంకొండ ముత్తేశం, బెల్లంకొండ కిరణ్, ఆలేటి. రాంబాబు, మధు, ఇంతియాజ్, బాబు నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్

**-దేశం మహోన్నత నేతను కోల్పోయింది.**

**-నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క. ఉపేందర్**

పాలేరు డిసెంబర్28 ప్రజా జ్యోతి



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో దేశం మహోన్నతమైన నాయకుడ్ని కోల్పోయిందని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.. డా.మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు చైర్మన్ గా, ఆర్థికమంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు. భారతదేశ చరిత్ర పుటలలో డా.మన్మోహన్ సింగ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన కితాబిచ్చారు. ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దశ, దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. సరళీకృత ఆర్థిక విధానాల రూపకల్పన చేసి ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని ఆర్థిక శక్తిగా మార్చిన ఘనత ఆయనదేనని ఆయన గుర్తు చేశారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత ఒక్క మన్మోహన్ సింగ్ దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి డా .మన్మోహన్, సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవారు. డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందని ఆయన అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ గారు అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. అనంతరం ఆయన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.